# “సార్క్ యూత్ అవార్డ్ 2014” కు దరఖాస్తుల ఆహ్వానము

జూన్ 3, 2014

“సార్క్ యూత్ అవార్డ్ 2014” కు సార్క్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. అసాధారణమైన యువ ప్రతిభ ను గుర్తించటము మరియు ఈ ప్రాంతములో యువత యొక్క అభివృద్ధిని ప్రోత్సహించటము ఈ యోజన యొక్క ఉద్దేశ్యము.

**లక్ష్యములు:**

1. యువకులు చేసిన ఉత్తమ పనిని గుర్తించటము;
2. అనేక రంగములలో ఉత్తమ ప్రతిభ ను సాధించుటకు యువతకు ప్రోత్సాహము ఇవ్వటము;
3. యువత యొక్క విద్యా మరియు సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరచటము మరియు సృజనాత్మక కార్యాలలో వారిని ప్రోత్సహించటము; ఇంకా
4. మంచి సాంఘిక అలవాట్లను మరియు విలువలను యువతలో పెంపొందించటము

**అవార్డ్ యొక్క థీమ్:**

అవార్డ్-2014 యొక్క థీమ్ “ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా లో యువత నాయకత్వము” గా నిర్ణయించబడినది.

**అర్హత:**

1. నామినేషన్ సమయానికీ 18-30 సంవత్సరముల లోపు వున్న భారత స్త్రీ నాగరీకులకు మాత్రమే ఈ అవార్డ్ ఇవ్వబడుతుంది.
2. సాంఘిక దురాచారాలను రూపుమాపటము మరియు సాంఘిక శ్రేయస్సు మరియు అందరి మంచి కోరే విషయాలలో మీడియా లిటరసి కు అసాధారణమైన సేవ చేసి వుండుట.

**అవార్డ్ యొక్క వివరణ:**

1. ఇంగ్లిష్ లో ప్రశంసలతో కూడిన వ్యక్తిగత వివరణ (సైటేషన్)
2. సార్క్ గోల్డ్ మెడల్
3. యూఎస్$ 3000 (యూఎస్ $ మూడు వేలు) నగదు బహుమతి
4. అవార్డ్ ఇచ్చే చోటుకు ప్రయాణించుటకు రానుపోను ఎయిర్ టికెట్ మరియు పై ఖర్చులు

**ఆఖరి తేదీ:**

నిర్ణీత పద్ధతిలో పూర్తి చేసిన దరఖాస్తులు అందుటకు చివరి తేదీ 5 జులై 2014. శుభ్రముగా టైప్ చేయబడిన దరఖాస్తులు, అవసరమైన పత్రాలతో సహా, చివరి తేదీ కి కానీ అంతకు ముందు కానీ అందేలా ఈ క్రింది అడ్రెస్ కు పంపాలి:

Attache (SAARC)
Ministry of External Affairs
Room No.1044, A-Wing, Jawaharlal Nehru Bhawan,
23-D, Janpath

New Delhi – 110 001

E-mail: aosaarc@mea.gov.in

దరఖాస్తు మరియు సమాచార పత్రము http://www.mea.gov.in నుండి లేక aosaarc@mea.gov.in నుండి ఈమేల్ ద్వారా పొందవచ్చు.

గమనిక: సరిగ్గా పూర్తి చేయబడని దరఖాస్తులు మరియు చివరి తేదీ తరువాత అందబడ్డ ఎంట్రీ లు అంగీకరించబడవు.

దరఖాస్తు

సమాచార పత్రము